# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 19 | మార్చి | 2025 | పేజీలు: 5


## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 18.ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలలో భాగంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫిజిక్స్, ఎకనామిక్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం రోజున ఇంటర్మీడియట్ ..మిగతా 2లో

### బిజెపి ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక

## బీజేపీ దృక్కోణం కార్యక్రమం




**కామారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి మార్చి 18.** బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన మంగళవారం ఒకే దేశం, ఒకే ఎన్నిక బీజేపీ దృక్కోణం పై బీజేపీ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో కార్యశాల (వర్క్ షాప్ ) నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక రాష్ట్ర, ఏదో ఒక ఎన్నిక జరుగుతూనే ఉండటం వల్ల అభివృద్ధి కి ఆటంకం కలుగుతుందని, ఆర్థికంగా కూడా చాల భారం కలుగుతుందని , రాజకీయంగా కూడా అనిశ్చితి ఏర్పడుతుందని అందుకే నరేంద్ర మోది దూర దృష్టితో జమిలి ఎన్నికల పై మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవిద్ ఛైర్మెన్ గా, హెూమ్ మంత్రి అమిత్ షా, గులాం నబీ ఆజాద్, కశ్యప్ ఇలా అన్ని వర్గాల వ్యక్తులతో కమిటీ వేయటం జరిగిందనీ, ఆ కమిటీ నివేదిక ప్రకారం దేశంలో ఒకే సారి రాష్ట్ర, కేంద్ర ఎన్నికలు నిర్వహించి మూడు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి తర్వాత నాలుగున్నర సంవత్సరాల పాటు ఎన్నికలు లేకుండా కేవలం పాలన పై దృష్టి కేంద్రీకరించ వచ్చు అని అంతే కాకుండా ఏ రాష్ట్రంలో అయినా రాజకీయ అనిశ్చితి వచ్చి ప్రభుత్వం కూలీ పోయిన, కేంద్ర ప్రభుత్వం సరియైన భలం లేక కూలిపోయిన మిగిలిన కాలానికి మాత్రమే ఎన్నికలు నిర్వహించి తర్వాత యధావిధిగా అన్ని రాష్ట్రాలలో ఎన్నికలు నిర్వహించవచ్చు అని సూచించారు. అంతే కాకుండా జామిలి ఎన్నికల నిర్వహణ కోసం ఇప్పుడు కేంద్ర,, రాష్ట్ర ..మిగతా 2లో



## అంకిత భావంతో పనిచేసి ఉన్నతాధికారుల మన్ననలు పొందాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 18. మంగళవారం తన ఛాంబర్ లో స్టాఫ్ నర్సులు, వాక్సిన్ కోల్డ్ చైన్ మేనేజర్ లుగా కాంట్రాక్టు పద్ధతిన నియామకపు ఉత్తర్వులను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం తో పాటు అంకిత భావంతో పనిచేసి అధికారుల మన్ననలు పొందాలని అన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద కాంట్రాక్టు పద్ధతిన 26 మందికి , వాక్సిన్ కోల్డ్ చైన్ మేనేజర్ గా ఒకరికి నియామకం పత్రాలు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య డా. చంద్రశేఖర్, సబ్ యూనిట్ ఆఫీసర్ చలపతి లు పాల్గొన్నారు.

## సమస్యలు ఉంటే మా దృష్టికి తెండి

### మా పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం ప్రభుత్వ పనులపై వెళ్లే ముందు మీ పై అధికారులకు చెప్పండి అదనపు కలెక్టర్ విక్టర్, ఐసిడిఎస్ పిడి ప్రమీల

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 18. కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ప్రారంభించిన రెండు రోజుల ధర్నా మంగళవారంతో ఆందోళన మధ్య ముగిసింది. ధర్నా ను ఉద్దేశించి సిఐటియు నాయకులు మాట్లాడుతూ కార్మికులందరూ కలిసికట్టుగా ఉండి పోరాడితేనే ..మిగతా 2లో





## వాసవి పాఠశాల విద్యార్థిని తపస్విని సత్కరించిన విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు!

**(ప్రజా జ్యోతి) ఆర్ సి బాన్సువాడ మార్చ్ 18.** బాన్సువాడ మండల కేంద్రంలోని వాసవి పాఠశాల విద్యార్థిని తపస్వి ఇటీవల జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి అందుకున్నందుకు గాను మంగళవారం నాడు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పోటీ పరీక్షలు, ఉపన్యాసాలు, వ్యాసరచన లలో విద్యార్థి దశ నుంచే శిక్షణ అందించడం అవసరమని, విద్యార్థులకు పోటీ పరీక్షలు ఒక పరిక్ష మాత్రమే కాదని, వారి భవిష్యత్తు నిర్మించే ఒక మార్గమని ఈ పరీక్షలు విద్యార్థుల్లో ఉన్న సామార్థ్యాన్ని గుర్తించి నైపుణ్యాన్ని పెంపొందిస్తాయి, వారి లక్ష్యాలను సాధించడానికి దోహదపడుతాయని, విద్యార్థిని తపస్వి ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి సాధించడం వాసవి పాఠశాలకే గర్వకారణమన్నారు. ఈసందర్భంగా ఆయన పాఠశాలల నిర్వాహకులను అభినందించారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక బీజేపీ దృక్కోణం కార్యక్రమం

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వాల కాల పరిమితి నీ పెంచడమో తగ్గించడమో చేసి జమిలి ఎన్నికలు నిర్వహణ చేపట్టాలని కమిటీ సూచించిదని అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విషయంలో కాంగ్రెస్ పార్టీతో పాటు వామపక్ష పార్టీలు, కొన్ని ప్రాంతీయ పార్టీలు కావాలనే రాద్ధాంతం చేసి ప్రజల్లో అభద్రతా భావాన్ని పెంపొందించాలని చూస్తున్నాయన్నారు. కావున ఈ అంశం పై బీజేపీ దృక్కోణాన్ని జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో కార్యశాల లు నిర్వహించి కార్యకర్తలకు అవగాహన కల్పించాలని ఉద్దేశ్యంతో పార్టీ ఉందని ప్రతి బీజేపీ కార్యకర్త ఈ విషయంపై సమగ్ర సమాచారంతో ప్రజలకు, మీడియా మిత్రులకు, వివరించి ప్రతి పక్షాల కుట్రలను భగ్నం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్, రంజిత్ మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, కార్యక్రమం కన్వీనర్ లింగరావు, నాయకులు వేణు, శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, భరత్, నరేందర్, రమేష్, శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

మొదటి పేజీ తరువాయి...

ద్వితీయ సంవత్సరం ఫిజిక్స్, ఎకనామిక్స్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 38 కేంద్రాలలో 8423 మంది విద్యార్థులకు గాను 8243 మంది విద్యార్థులు హాజరు కాగా, 180 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. ఇందులో 7140 మంది విద్యార్థులు జనరల్ అభ్యర్థులకు గాను 6999 మంది హాజరు అయ్యారని, 141 మంది గైర్ హాజరు అయ్యారని, వొకేషనల్ కోర్సులో 1283 మందికి గాను 1244 మంది హాజరు కాగా 38 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారని తెలిపారు. ఈ రోజు జరిగిన పరీక్షలలో ఏ విద్యార్థి కూడా మాల్ ప్రాక్టీసు క్రింద బుక్ చేయబడలేదని తెలిపారు.

# సమస్యలు ఉంటే మా దృష్టికి తెండి

మొదటి పేజీ తరువాయి...

సమస్యలను పరిష్కరించుకోవడం జరుగుతుందని, ఏ రంగంలో పనిచేసిన కార్మికులందరూ కలిసికట్టుగా ఉండాలని ఈ సందర్భంగా అంగన్వాడీలకు సూచించారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చేపట్టిన రెండు రోజుల ధర్నా కార్యక్రమం మంగళవారం రోజున అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్కు తమ సమస్యలు విన్నవించి వినతి పత్రం ఇస్తామని వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులకు అంగన్వాడీ వర్కర్లకు మధ్య కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. ఎండలోన మేమా ఏసిలోన మీరా అంటూ అంగన్వాడీలు చేసిన ఆందోళన చుట్టుపక్కల మారు మోగింది. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు. ఈ వాతావరణాన్ని ముందే గ్రహించిన పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు సురేష్ గొండ , సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, నాయకులు కొత్త నర్సింలు, రాజనర్సులు ఈ కార్యక్రమంలో పాల్గొని అంగన్వాడీలతో కలిసి కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చేందుకు బయలుదేరగా భారీకేడ్ల వద్దనే వీరిని నిలిపివేసి రూరల్ సీఐ రామన్ అధికారులను పిలిపిస్తామని చెప్పి అదనపు ( రెవెన్యూ ) కలెక్టర్ విక్టర్, ఐసిడిఎస్ పిడి ప్రమీల ఏఎస్పీ చైతన్య రెడ్డిలు



అంగన్వాడీల వద్దకు వచ్చి వారి సమస్యలను పూర్తిగా తెలుసుకున్నారు. అనంతరం అదనపు కలెక్టర్ విక్టర్, ఐసిడిఎస్ పిడి ప్రమీల లు మాట్లాడుతూ మే 23 డిమాండ్లలో మా పరిధిలో ఉన్న డిమాండ్లను పరిష్కరిస్తామని మిగిలిన వాటిని పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం తమకు అప్పగించిన విధులను నిర్వహించేందుకు వెళ్లిన సమయంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు వచ్చి తాము సెంటర్లలో లేమనే సాకి తో ఆరోజు ఆబ్సెంట్ వేస్తున్నారని అధికారులకు వివరించారు. మీరు ప్రభుత్వం ఇతర పనులు చేయించేందుకు పంపిన సమయంలో మీ పై అధికారులకు సమాచారం ఇచ్చి వెళ్లాలని, అప్పటికీ మీ పై అధికారులు మిమ్ములను ఇబ్బందుల గురి చేస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సెక్టార్ల లీడర్లు బి లక్ష్మి, సునంద, సునీత, దేవకరణ, ఆర్ అనసూయ, సురేఖ, ఇందిరా, లలిత, విజయ, యాదమ్మ, విజయ లతో పాటు సుమారు 800 మంది అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# సౌత్ క్యాంపస్‌లో ఘనంగా ప్రపంచ సోషల్ వర్క్ దినోత్సవం






**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 18.** తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లో సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సోషల్ వర్క్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి (డబ్ల్యు ఓ ఆర్ డి) అనే స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ మల్లవరపు ప్రసాద్ ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మార్చ్ నెల మూడవ వారం ఈ ప్రపంచ సోషల్ వర్క్ దినోత్సవం నిర్వహిస్తారని తెలిపారు. ఈ దినాన్ని ప్రపంచ సోషల్ వర్క్ స్కూల్స్ తో కూడిన ప్రపంచ సోషల్ వర్క్ అసోసియేషన్ ప్రకటించింది అని అన్నారు. ఒక్కో సంవత్సరం ఒక్కో థీమ్ ను తీసుకుంటారని ఈ సంవత్సరం తరాల మధ్య సంఘీభావం,సహనాన్ని పెంచడం అనే అంశాన్ని తీసుకున్నారని అన్నారు. నేడు సమాజంలో తరాల మధ్య అంతరం పెరిగిందని,అందుకే మానసిక సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. ఉమ్మడి కుటుంబాలు పోయి చిన్న కుటుంబాలు రావడం వల్ల కుటుంబ వ్యవస్థ పోయి ఒకరికొకరు సహకారం కొరవడిందని అన్నారు. అలాగే తమ సంస్థ ఎయిడ్స్ రోగులకోసం పని చేస్తుందని అందువల్ల తాము సమాజంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నమని అన్నారు. అన్ని జబ్బుల్లాగే ఇది ఒక జబ్బు అన్నారు. సమాజంలో దీనిపై వివక్ష పోవాలని అన్నారు. సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ నేటి సమాజంలో సోషల్ వర్క్ విద్యార్థుల బాధ్యత ఉందని అన్నారు. ఎన్నో సామాజిక రుగ్మతలు ఉన్నాయని వాటిని రూపు మాపాలని కోరారు. సోషల్ వర్క్ హెడ్ డా.అంజయ్య బందెలట్లాడుతూ సోషల్ వర్క్ విద్యార్థులకు సమాజం పట్ల బాధ్యత ఉండాలని తెలిపారు. అందుకే వివిధ స్వచ్ఛంధ సంస్థల దగ్గరికి పరిశీలన నిమిత్తం విద్యార్థులను పంపుతామని తెలిపారు. అలా కాకుండా ఈరోజు సంస్థలే తమ దగ్గరికి వచ్చాయని వాటి నుంచి అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు.పూర్వ విద్యార్థులు వివిధ సంస్థల్లో ఉద్యోగాలు సంపాదించి సామాజిక కార్యకర్తలుగా పని చేస్తున్నారని వారిమార్గంలో అందరూ భవిష్యత్ నిర్మించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.రాజేశ్వరి, సోషల్ వర్క్ బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా.వీరభద్రమ్ మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ సంస్థల స్టాల్ లను ఏర్పాటు చేసారు. సఖి సెంటర్ కామారెడ్డి, (డబ్ల్యు ఓ ఆర్ డి) సంస్థ నిజామాబాద్,సాధన స్వచ్ఛంద సంస్థ,చైల్డ్ రైట్స్ సంస్థ –కామారెడ్డి, తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ లు తమ త సంస్థలు అందిస్తున్న సేవలను వివరించారు.న్యాయ సేవా సంస్థ శిబిరం ఏర్పాటు చేశారు. తాము అందిస్తున్న న్యాయ సేవలను వివరించారు. జిల్లా జడ్జి టీ .నాగరాణి శిబిరాన్ని ప్రారంభించారు. రెడ్ క్రాస్ సంస్థ బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. విద్యార్థులు రక్తదానం చేశారు. వివిధ సంస్థలలో ఉద్యోగాలు సంపాదించిన పూర్వ విద్యార్థులకు,స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులను సన్మానించారు. కార్యక్రమంలో సోషల్ వర్క్ విభాగం అధ్యాపకులు ,హాస్టల్ వార్డెన్ డా. యాలాద్రి, డా.నర్సయ్య,డా.రమాదేవి, డా.సంతోష్ గౌడ్ వివిధ విభాగాల అధ్యాపకులు డా.సబిత,డా.మోహన్ బాబు,డా.లలిత,డా.హరిత , ఏపీ ఆర్వో డా.సరిత పీట్ల, ఉమెన్స్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ వైశాలి,డా.నారాయణ, డా.కనకయ్య, అనుబంధ కళాశాలల అధ్యాపకులు డా.రమేష్,పరిశోధక విద్యార్థి డా. పిబి.సత్యం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ





**ఎల్లారెడ్డి మార్చి 18 ( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని మల్లాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా ఐదోవ తరగతి విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా పాత్ర వహించి మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం మాట్లాడుతు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా పాత్ర వహించి పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాటలు బోధించడం జరిగిందన్నారు. ప్రధానోపాధ్యాయులుగా కె. రోహిత్, ఉపాధ్యాయులుగా నవనీత, అవంతిక, సింధుజా, జానుప్రియ, విష్ణువర్ధన్, టుశాంత్, ఇందు, జస్వంత్, సౌమ్యలు మిగతా విద్యార్థుకు సబ్జెక్టుల వారీగా వారి వారి పాత్ర నిర్వహించారు. దీనివల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనే విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని తెలిపారు. విద్యార్థులు అందరూ వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం, ఉపాధ్యాయులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**రాజంపేట (భిక్కనూర్) మార్చి 18 (ప్రజా జ్యోతి)** బిక్కనూర్ మండలం జంగంపల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం, హైదరాబాద్‌కు చెందిన ఆనంద్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై నిజామాబాదు నుండి హైదరాబాద్ వెళుతుండగా, జంగంపల్లి గ్రామ శివారులో బైకు అదుపుతప్పి రోడ్డు కిందికి వెళ్లింది. ఈ ప్రమాదంలో ఆనంద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అయితే గాయాలు తీవ్రత ఎక్కువగా ఉండటంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ రోడ్డు ప్రమాదం స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. మృతుడి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేస్తున్నారు.



## నీటి సమస్యను పరిష్కరించిన మున్సిపల్ అధికారులు

**ఎల్లారెడ్డి మార్చి -18(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని రెండోవ వార్డు పరిధిలో బీసీ కాలనీలో ఇటీవల నెలకొన్న తాగునీటి సమస్య(బోర్లు ఎత్తిపోస్తుండటం) పలువురు కాలనీ వాసులకు నీటి ఎద్దడి సమస్య ఏర్పడిందని ఈ తాగునీటి సమస్యను అలాగే కాలానిలో నెలకొన్న పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని ఇటీవల మున్సిపల్ కమిషనర్ మహేష్ ను కాలనీవాసులు కోరగా స్వయంగా బీసీ కాలనీలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ మహేష్, మున్సిపల్ ఏఈ వినోద్ తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు.. బోర్ ఎత్తిపోయకుండా మరమ్మత్తు పనులను చేయించడం జరిగింది. దీంతో కాలనీ వాసులకు నీటి సమస్యను పరిష్కరించిన అధికారులు రానున్న రోజుల్లో సైతం ఎలాంటి తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించినందుకు కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ మహేష్, మున్సిపల్ ఏఈ వినోద్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా కేంద్రంలో ఆరవ రోజు రిలే నిరాహార దీక్షలు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 18.** ఎమ్మార్పీఎస్ జిల్లా కేంద్రంలో కామారెడ్డి పట్టణం మున్సిపల్ దగ్గర మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఆరవ రోజులు రిలే నిరాహార దీక్షలు నిరసనలు చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాజీ బట్ట వెంకట రాములు మాట్లాడుతూ ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు ఉత్తర్వులు ప్రకారం నిండు అసెంబ్లీ సభలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి దేశంలో ఎక్కడ జరగనటువంటి వర్గీకరణ నేను మొట్టమొదటిగా నేను చేస్తానని మాదిగలకు



నేను ముందుండి ఉంటానని వర్గీకరణ చేసి తిరుతానని శమీ కమిషన్ శమీ అక్సర్ వేయడం జరిగింది. మంత్రుల సబ్ కమిటీ వేయడం జరిగింది. కానీ 15 లక్షలు ఉన్నటువంటి మాలలు 32 లక్షల నటువంటి మాదిగలు 9% ఇవ్వడం బాధాకరమని 11% రావాల్స వాటా మేమెంత మాకంత రావాల్సిన వాటర్ తగ్గించి న్యాయం చేయించే పనిలో ఉన్నాడని అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించే వరకు గ్రూప్ వన్ గ్రూప్ టు గ్రూప్3,.విడుదల చేయొద్దని డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ మాదిగలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. మందకృష్ణ మాదిగ కు వ్యతిరేకంగా కొంతమంది మాదిగనే వేసుకొని వ్యతిరేకంగా కార్యక్రమం చేస్తున్నారు ఆయనకు తగిన సమయం బుద్ధి చెప్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సత్తి గారి లక్ష్మి కొత్తూరు సాయిలు ఆర్ భాగయ్య రాజకీయ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర్ లక్ష్మణ్ అంజయ్య రాజు గణేష్ శైలాష్ సత్తయ్య పద్మ రాజ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట నూతన తహశీల్దార్‌గా యు.సురేష్



**రాజంపేట మార్చి 18 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా రాజంపేట తహశీల్దార్ తహసిల్దార్ గా విధులు నిర్వహించిన అనిల్ కుమార్‌ను పిట్లంకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో యు. సురేష్‌ను రాజంపేట నూతన తహశీ ల్దార్‌గా నియమించారు. యు. సురేష్ ప్రస్తుతం బిచ్కుంద తహ శీల్దార్‌గా పని చేస్తున్నారు. తాజా బదిలీలతో ఆయన త్వరలో రాజంపేట బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రభుత్వ పరిపాలనా మెరుగుదల కోసం ఈ మార్పులు చేపట్టినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. బదిలీ అయిన తహశీల్దార్లు త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నారు. జిల్లా యంత్రాంగం కొత్తగా నియమితులైన అధికారులతో పరిపాలనను మరింత సమర్థంగా నిర్వహిం చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

## రాజంపేటలో తై బజార్ వేలంపాట ఈ నెల 21న



**రాజంపేట మార్చి 18 (ప్రజా జ్యోతి)** రాజంపేట ఈ నెల 21న తై బజార్ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని రాజంపేట గ్రామ కార్యదర్శి ఎన్. అశోక్ కుమార్ తెలిపారు. మండల పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో స్థానిక గ్రామ సచివాలయంలో ఈ వేలంపాట నిర్వహించనున్నారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు నిర్దిష్ట డిపాజిట్ చెల్లించి రసీదు పొందాల్సి ఉంటుందని అశోక్ కుమార్ తెలిపారు. డిపాజిట్ చెల్లించిన వారికే వేలంపాటలో పాల్గొనే అర్హత ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వేలంపాటను దక్కించుకున్న వారు గ్రామ సచివాలయ నిబంధనల ప్రకారం ఏడాది పాటు తై బజార్ వసూలు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు సమాచారం అందిస్తూ, వేలంపాట ప్రక్రియలో పారదర్శకత పాటిస్తామని, ఆసక్తి కలిగిన వారంతా ముందుగా డిపాజిట్ చెల్లించుకుని వేలంపాటలో పాల్గొనాలని ఆయన సూచించారు.

# ఉచిత హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు

**బీర్కూర్ రిపోర్టర్(ప్రజా జ్యోతి) మార్చ్ 18** ఈరోజు వైరగ్ కేర్(లస్) కామరెడ్డి జిల్లా ఆధ్వర్యంలో బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో హివాడిస్ మిషన్-95 కాంపెయిన్ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైరగ్ కేర్ క్లస్టర్ లింక్ వర్కర్ భావన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ హిప్ / ఎయిడ్స్ టీబీ సుఖవ్యాధుల పట్ల అవగాహనా కల్గి వుండాలిని అలాగె ప్రతి ఒక్కరికి 18 -60 సంఎవరాలు కలిగిన వారు గ్రామంలో ఎవరైనా రక్త పరీక్షలు చేయించుకోవాలి, బాన్సువాడ ప్రభుత్వ దవాఖానా లొని ఐసీటీసీ స్టిల్ కౌన్సిలర్స్ వద్దకు వచ్చి ఉచిత హివ్ రక్త పరీక్షలు చేయించుకోవాలి, తెలంగాణ ఎయిడ్స్ నియంత్రణా మండలి వారు రాష్ట్రంలో హివ్ నీ పూర్తిగా అరికట్టే దిశగా ప్రయాణిస్తుంది కావున జిల్లాలు, మండలాలు, గ్రామాలు కూడా చేయి చేయి కలిపి హివ్ నిర్మూలనలో పాలు పంచుకోవాలి అని అందుకు ప్రతి ఆరోగ్య ఆయుషమన్ భవన్ కేంద్రాలలో కూడా ఈ పరీక్షలకు అవకాశం ఉందని, లో అనుమానాలు, అపోహలు ఉంటె 1097 ఉచిత



సలహా కేంద్రాలకు ఫోన్ చేసి తెలుసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ భావన, జోనల్ సూపర్వైజర్ రజిత, ఏఎన్ఎం జ్యోతి, ఆశ వర్కర్ సురేఖ, సుమలత తదితరులు పాల్గొన్నారు.



## ఎస్పీనీ కలిసిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 18.** కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర ని మంగళవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూల గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ గౌడ్,టౌన్ ఉపాధ్యక్షులు సంఘ గౌడ్, కార్యదర్శి కూచి పెంటయ్య, రామారెడ్డి ఇంచార్జ్ దినేష్, తదితరులు పాల్గొన్నారు.



## సుదర్శన నరసింహ హెూమం

**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 18.** నరసింహ స్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చుక్కాపూర్ నందు మంగళవారం మంగళవారం సుదర్శన నరసింహ హెూమం నిర్వహించడం జరిగినది. హెూమ కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్ రావు అర్చకులు సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

## నేడు అలిమ్కో కంపెనీ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 18** కామారెడ్డి జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అలిమ్కో ( అలిమ్కో ) కంపెనీ వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు బుధవారం ఉపకరణాలను పంపిణీ చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. అలిమ్కో సంస్థ వారి సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన జీవన ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఉదయం 9 గంటల నుంచి కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమానికి లబ్ధిదారులు తమ గుర్తింపు కార్డును తీసుకొని వచ్చి వారి పరికరాలను తీసుకోవాలని ప్రకటనలో కోరారు. జిల్లాకు వచ్చిన పరికరాల వివరాలు సిపి చైర్ 15, వీల్ చైర్ మమత 34, వీల్ చైర్ సాతి 10, వినికిడి యంత్రాలు 48, క్యాలిపర్స్ 25, క్రాచ్చుర్స్ 16, రూలేటర్స్ 18, బ్రెయిలీ కిట్ 9, ఎలక్ట్రానిక్ కర్ర 1, ఈ పరికరాలను అలింకో డాక్టర్ల పర్యవేక్షణ లబ్ధిదారులను పరిశీలించి వ్యక్తిగతంగా అందజేయబడును అన్నారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తో పాటు జిల్లా దివ్యంగా విద్యార్థుల విద్యా సమన్వయకర్త నాగేందర్, కృష్ణచైతన్య తెలియజేశారు.

# పోచారం గ్రామంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం

### వారం రోజుల పాటు కొనసాగనున్న ఈ శిబిరం

**నాగిరెడ్డిపేట్,మార్చి18(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో చివరి సంవత్సరం చదువుతున్న140 మంది విద్యార్థులచే జాతీయ సేవా పథకంలో భాగంగా వారం రోజులపాటు శిబిరం కొనసాగుతుందని ,ఈ వారం రోజుల్లో గ్రామ ప్రజలకు మొక్కలు నాటడం పై,ప్లాస్టిక్ నిషేధంపై,స్వచ్ఛతాహి సేవ, వయ్యారిభామ నిర్మూలనపై సామూహికంగా అవగాహన కల్పిస్తారని,రైతులతో కలిసి క్షేత్ర సందర్శన,మట్టి నమూనాల సేకరణ,భూసార పరీక్షలు,జీవన ఎరువులపై వాడకం పై రైతులకు శిక్షణ కార్యక్రమం,గ్రామంలో ఉచిత వైద్య శిబిరం,లింగాకర్షణ బట్టల ప్రదర్శన,కిచెన్ గార్డెన్ తో పోషకాహార భద్రత,మత్తు పదార్థాల నిషేధం పై అవగాహన,ఉన్నత విద్య పై స్థానిక విద్యార్థులకు అవగాహన కల్పించడం అవగాహన కల్పించడం లాంటి కార్యక్రమాలను చేపడతారని ఎంపీడీవో ప్రభాకర్ చారి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీలత,డాక్టర్ మీనా,డాక్టర్ చైతన్య,ఏరువాక



కేంద్రం కో ఆర్డినేటర్ అనిల్ రెడ్డి,శాస్త్రవేత్త రేవంత్,మాజీ సర్పంచ్ విజితా శ్రీనివాస్ రెడ్డి,పంచాయితీ కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### మంచి ఉత్తేజంతో ముందుకు సాగితే

# మంచి ఉత్తీర్ణత సాధించవచ్చు

**ఎల్లారెడ్డి మార్చి -18( ప్రజా జ్యోతి)** పదవ తరగతి విద్యార్థులు మంచి ఉత్తేజం తోటి ముందుకు సాగితే మంచి ఉత్తీర్ణత సాధించవచ్చని కళ్యాణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ అన్నారు. మంగళవారం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పనిలోనూ ప్రయత్నం లేకుండా పట్టుదలతో ముందుకు నడిస్తే విజయం తానుగా సొంతమవుతుందన్నారు. విద్యార్థిని విద్యార్థులకు విద్యాపరంగా ఆసక్తికరమైన అంశాన్ని ఎంచుకొని దానిని సాధించే దిశగా కృషి చేయాలని, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా జీవితాన్ని మలుచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు రాత్రింబవళ్లు కష్టపడి మనకు కావలసింది సమకూర్చి సంతృప్తి పరుస్తున్నారని వారి కోరికలకు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సరైన మార్గంలో పైనుంచి ఉత్తేజంతో ముందుకు కొనసాగాలని తెలియజేశారు. కళాశాల విద్య చాలా ఉన్నతమైనదని భవితరాలకు పునాది వేస్తుందని ఆదర్శప్రాయంగా కృషి చేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను అందుకొని మైలురాళ్లు దాటి విజయానికి నిర్వచనంగా




ఉండాలని ఎటువంటి ఒత్తిడి లేకుండా పదో తరగతి పరీక్షలు అద్భుతంగా రాసి సంచలన విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి కేరింతలతో హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమన్, అంజయ్య, బాలకృష్ణ, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, ఫాతిమా, రాజలక్ష్మి రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రూట్ సలాడ్‌లో పురుగులు

**ప్రజాజ్యోతిపాల్వంచ మార్చ్ 18.** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల గల ఐస్ క్రీమ్ దుకాణంలో పట్టణానికి చెందిన ఒక వ్యక్తి ఫ్రూట్ సలాడ్స్ ను తీసుకెళ్లాడు. ఇంటికి వెళ్లి చూడగా అందులో పురుగులు రావడంతో అవాక్కయ్యాడు . తిరిగి వెళ్లి సదరు దుకాణ దారునికి ఇదేంటని ప్రశ్నించగా, తప్పయింది క్షమించండి అంటూ దుకాణదారుడు చెప్పడం శోచనీయం. వేసవి కాలం రావడంతో పట్టణంలోని ఆయచోట్ల విచ్చలవిడిగా ఐస్ క్రీం జ్యూస్ దుకాణాలు వెలుస్తున్నాయి . వేసవి కాలాన్ని అదునుగా చేసుకొని అందిన కాడికి దండుకుంటున్నారు వేడి తాపానికి ఉపశమనం కలగడానికి . ఆరోగ్యం కొరకు ప్రజలు జ్యూస్లను ఐస్ క్రీములను సేవిస్తూ ఉంటారు ప్రజల రుచికరం కొరకు అనేక రసాయన పదార్థాలను కుళ్ళిపోయిన పండ్ల రసాలను కలిపి జ్యూస్లు ఐస్ క్రీమ్లను విక్రయిస్తున్నారు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఐస్ క్రీం దుకాణాదారులు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో ఇష్టానుసారంగా తమ వ్యాపార లాభార్జన దేయంగా ప్రజల ఆరోగ్యాన్ని ఏమాత్రం లెక్కచేయకుండా ఈ దందాను కొనసాగిస్తున్నారు. పట్టణ ప్రజలు తస్మాత్ జాగ్రత్త..

### బర్రెల షెడ్లు, పౌల్ట్రీ కోళ్ల ఫారం నిర్మాణాలను

# పరిశీలించిన ప్రత్యేక అధికారి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (దోమకొండ) మార్చి 18.** దోమకొండ మండలంలోని చింతామణి పల్లి, ముత్యంపేట గ్రామాలను ప్రత్యేక అధికారి సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా ఉపాధి హామీ పథకం నిధులతో బర్రెల షెడ్ నిర్మాణం , పౌల్ట్రీ కోళ్ల ఫారం నిర్మాణమునకు మార్కోటింగ్ ఇవ్వడం జరిగింది. నర్సరీలను పరిశీలించి అన్ని మొక్కలను ఎండ తాకిడి నుంచి సంరక్షించాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచనలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఏపీఓ రజిని టిఏలు హాజరైనారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలి

## ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాజు



**నాగిరెడ్డిపేట్,మార్చి18(ప్రజాజ్యోతి):** విద్యార్థులు ప్రణాళికయుతంగా చదివి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాల్తుమ్మెద ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాజు అన్నారు. మంగళవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఆత్మీయ వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో విద్యార్థిని,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నా రు.అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు విద్యార్థులు చేసిన నృత్యాలు,ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాజు మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి పట్టుదలతో చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని భవిష్యత్తులో మంచి స్థానంలో స్థిరపడాలని ఎన్నికష్టాలు వచ్చినా లక్ష్యాన్ని మరువద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పరమేశ్వర్, దిగంబర్, మాధవి ,రాధిక మహిపాల్, మహినుద్దీన్ జ్వాల తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**ఎల్లారెడ్డి మార్చి 18 (ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలంలోని అన్నాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లతో పాటు హాల్ టికెట్ల కవర్లు, పెన్స్, పెన్సిల్, స్కేల్ లను అన్న సాగర్ గ్రామ యువకుడు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పీకే నరేష్ పంపిణీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పదిలో సాధించిన మార్కులు ఉన్నత విద్యకు ఎంతో దోహదపడు తాయన్నారు. ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వర్ రెడ్డి, జోసెఫ్ రుత్న కాంత్, గ్రామ యువకులు నిరంజన్ రెడ్డి, సాయికిరణ్ యాదవ్, జైపాల్,కాశీరామ్ యాదవ్, అరుణ్ రెడ్డి, మహేందర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్డుకు డ్రైనేజి నిర్మాణం చేపట్టాలి





**నాగిరెడ్డిపేట్,మార్చి18(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి 765–డి నిర్మాణ పనులలో భాగంగా మండల కేంద్రంలో రోడ్డును నిర్మిస్తూ పక్కన సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేసి మధ్యలో మురుగు కాలువ నిర్మాణంను ప్రభుత్వం చేపట్టింది . కాగా మంగళవారం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు సమీపంలో సర్వీస్ రోడ్డులో పనులు నిర్వహిస్తుండంగా డ్రైనేజి కోసం ఏర్పాటు చేసిన పైపులను గమనించిన గుత్తేదారులు వాటిని తొలిగించే ప్రయత్నం చేయడంతో స్థానికులు సిబ్బందితో వాగ్వాదానికి దిగారు.గ్రామంలో డ్రెయిన్ మూసేయడం వల్ల పక్క ఇళ్లల్లో వాడకం నీరు బయటకు పోయే మార్గం లేక మురుగు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతోందని మొరపెట్టుకున్నారు. గ్రామంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ సమస్య ను పరిష్కరించిన తర్వాతే రోడ్డు నిర్మాణం చెప్పట్టాలని అప్పటివరకు డ్రైనేజి పైపులను తొలిగేంచేదిలేదని కాంట్రాక్టర్ తో వాగ్వాదానికి దిగారు.దాంతో సిబ్బంది మాట్లాడుతూ గ్రామంలో రోడ్డు పనులు సగా భాగం పూర్తికాగా అక్కడి ప్రజలకు ఎలాంటి నిర్మాణాలకు అనుమతి ఇవ్వలేదని ఇప్పుడు మీకు అవకాశం కల్పించలేమని అవి నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి సమాచారం లేకుండా పైపు లైన్ ఎలా ఏర్పాటు చేస్తారని గ్రామస్థులకు తెలిపారు.ఉన్నతాధికారులతో చర్చించి సమస్యకు పరిస్కారం లభించేలా కృషి చేస్తామని తెలుపడంతో గొడవ సద్దుమనిగింది.



## ఆశా కార్యకర్తల డిమాండ్లపై తహశీల్దార్‌కు వినతిపత్రం

**రాజంపేట మార్చి 18 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆశా కార్యకర్తలు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు వినతిపత్రం సమర్పించారు. వారు ప్రభుత్వానికి తమ డిమాండ్లను వివరించి, తక్షణమే పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ, “చాలా సంవత్సరాలుగా అరకొర వేతనాలతో జీవనం సాగిస్తున్నాం. ప్రభుత్వ సేవలందించేందుకు నిరంతరం శ్రమిస్తున్నా సరైన గుర్తింపు లభించడం లేదు. ఉద్యోగ భద్రతతో పాటు, నెలకు కనీసం రూ.18,000 వేతనం ఇవ్వాలని మా ప్రధాన డిమాండ్,” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేక మంది ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతును తెలియజేశారు. వారు ప్రభుత్వాన్ని వేడుకుంటూ, తమ సమస్యలను పరిష్కరించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకం

**బాన్సువాడ టౌన్ ప్రజాజ్యోతి మార్చి 18.** బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం రాష్ట్ర శాసనసభలో బీసీ 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడంతో కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకొని రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ కలేక్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్ర శాసనసభలు 42 శాతం బీసీలకు రిజర్వేషన్

**బీర్కూర్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి మార్చి 18)** ఈరోజు రాష్ట్ర శాసనసభ లో 42% బీసీలకు రిజర్వేషన్ సభ ఆమోదం తెలుపడంతో బీర్కూర్ మండల నాయకులు బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో బీర్కూర్ మండల అధ్యక్షులు బోయిని శంకర్,డిసిసి కార్యదర్శి కాంత్ రెడ్డి. ఉపాధ్యక్షులు గొండ్ల శ్రీనివాస్ ఏఎంసి వైస్ చైర్మన్ యామ రాములు, మాజీ ఎంపీపీ రఘు, మాజీ ఎంపిటిసి సందీప్ పటేల్,డైరెక్టర్ గొండ్ల రాజు, పుల్లని పీరయ్య, మొగులుగొండ, లక్ష్మి నారాయణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.